## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



కాణిపాకం, జూన్ 5 ప్రభాతవార్త: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఈఓ కె.పెంచల కిషోర్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం దార్మెంటరీ ముందు భాగంలో వున్న ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో దేవతా వృక్షాలను నాటారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ధనుంజయ, హరి మాధవరెడ్డి, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరెండెంట్ వాసు, ఇంజనీరింగ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


# ఈతకు వెళ్లి.. తల్లిదండ్రులకు శోకం మిగిల్చి

### చెరువులో నీట మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి !! మోట్లపల్లిలో సంఘటన.. గ్రామంలో విషాద ఛాయలు !!



చెరువునుంచి పైకి తీసిన విద్యార్థుల మృతదేహాలు, విద్యార్థుల ప్రాణాలు మింగేసిన చెరువు

వి.కోట, జూన్ 5 ప్రభాతవార్త

సరదాగా ఈత కొట్టేందుకు నలుగురు విద్యార్థులు చెరువు వద్దకు చేరుకుని ఈత రాక ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృత్యువాత పడి తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చారు. ఈ విషాదకర సంఘటన వి.కోట మండలం మోట్లపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామంలో చంద్రశేఖర్, రెడ్డెప్ప, ఆదెప్ప కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరంతా పొట్టకూటి కోసం వి.కోట పట్టణంకు కూలీలుగా వెళ్లి వచ్చేవారు. ఈనేపథ్యంలో వీరి కుటుంబాలు గురువారం వి.కోట పట్టణంకు వెళ్లాయి. అయితే చంద్రశేఖర్ కుమారుడు నిఖిల్ (13), రెడ్డెప్ప కుమారుడు కుశాల్ (11), ఆదెప్ప కుమారుడు అయిన జగన్ (9)లు రెడ్డెప్ప పెద్దకుమారుడు పూర్ణేష్‌తో కలసి ఆటలాడుకుంటూ ఈత కొట్టేందుకు గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో భారీ గుంతలు ఉండడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు నీరు మోస్తరుగా చెరువులో చేరాయి. ఈచెరువులో నలుగురు విద్యార్థులు కలసి ఈతకు దిగారు. అయితే పూర్ణేష్‌కు ఈత రావడంతో అతను కొంతసేపు ఈతకొట్టి గట్టుకు చేరాడు. అయితే నిఖిల్, కుశాల్, జగన్‌లకు ఈతరాకపోగా లోతట్టు ప్రాంతంలో మునగసాగారు. అంతలోనే పూర్ణేష్ వారిని చెరువు కట్టపై ఉన్న తీగల ద్వారా పైకి లాగే యత్నం చేసినా ఫలితం లేకపోయింది. దీంతో పూర్ణేష్ గ్రామంలోకి పరుగులు తీసి గ్రామస్తులకు జరిగిన విషయం తెలిపాడు. గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకుని పిల్లలను కాపాడే యత్నం చేశారు. ముగ్గుర్ని పైకి తీశారు. ఓ బాలుడు శ్వాస తీస్తుండడంతో అతన్ని ఆస్పత్రికి తరలించే యత్నం చేయగా అతనుకూడా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సైతం చెరువు వద్దకు చేరుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను పంచనామా నిమిత్తం పలమనేరుకు తరలించారు.

**తల్లిదండ్రుల ఆక్రందనలు :**

ముగ్గురు పిల్లలు ఒకేసారి చెరువులో మునిగి మృతి చెందడంతో వారి తల్లిదండ్రుల ఆక్రందనలు మిన్నంటాయి. తమ కళ్ల ఎదుటే ఉన్న చిన్నారులు ఒక్కసారిగా ఈతకు వెళ్లి మృత్యువాత పడడం వారిని కలచి వేయించింది. చెరువు వద్దనే పెద్ద ఎత్తున కుటుంబీకులు కన్నీళ్లు పెట్టడం అందర్నీ కంటతడిపెట్టించింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలు ఇక లేరనే విషయాన్ని వారు తట్టుకోలేక భోరుమంటూ విలపించారు. బాలురుమృతితో గ్రామంలోవిషాదఛాయలు అలుముకున్నాయి.

## సర్వభూపాలునిపై సర్వజగద్రక్షకుడు



తిరుపతి, జూన్ 5ప్రభాతవార్త: గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి ఉభయదేవేరులతో కలసి సర్వజగద్రక్షకుడు గోవిందరాజులు సర్వభూపాల వాహనంపై భక్తులను కటాక్షించాడు. గోవిందరాజస్వామి రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్థం. విష్ణత్వంలేనివాడు రాజుకాలేదు. రాజులందరూ భగవంధంశం కలవారే. తూర్పు దిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. సర్వభూపాలవాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ విఆర్ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఏవిఎస్ఓ మోహన్‌రెడ్డి, అధికారులు, శ్రీవారిసేవకులు, అర్చకులు పాల్గొన్నారు.

**ఉదయం కల్పవృక్షంపై**

గరువారం ఉదయం వృక్షాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న కల్పవృక్షం చెట్టు నీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి ఉదయం గోవిందరాజస్వామి తిరుమాఢవీధుల్లో కన్నులపండువగా విహరించి భక్తులను కటాక్షించాడు.

**-నేటి రాత్రి గరుడసేవ:**

బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు నేటి రాత్రి గరుడ వాహనంపైగోవిందరాజస్వామి ఊరేగనున్నారు.

### భక్తులకు అవగాహన కల్పించేలా ...

## భగవంతుని చెంత సేవాభావంతో విధులు

**-టిటిడి నూతన సివిఎస్ఓ మురళీకృష్ణ**



తిరుమల, జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి: ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భక్తులకు అవగాహన కల్పిస్తూ, సేవాభావంతో సిబ్బందివిధులు నిర్వర్తించేలా చూడటమే ప్రధమకర్తవ్యమని టిటిడి నూతన ముఖ్యనిఘాభద్రత అధికారి కెవి మురళీకృష్ణ తెలిపారు. పోలీసుశాఖతోబాటు టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగాలను సమన్వయంగా పనిచేయించేలా,సాంకేతికతను వినియోగించి పనితీరు మెరుగుపడేలా చూస్తానన్నారు. నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకురాకుండా భక్తులకు మరింతగా అవగాహన కల్పించడం, అనుమానిత వ్యక్తులు ,వస్తువులు కనిపించినా వెంటనే సమాచారం అందించేలా చూస్తానన్నారు. దేవదేవుని ఆశీస్సులతో టిటిడిలో పనిచేసే అవకాశం రావడం భాగ్యమని, భద్రతాపరంగా అలిపిరి తనిఖీ కేంద్రంతో బాటు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ క్యూలైన్లలో తనిఖీలు మరింత పటిష్టంగా,నిశితంగా తనిఖీలు చేయిస్తానన్నారు. టిటిడి 35 వ సివిఎస్ఓగా నియమితులైన కెవి మురళీకృష్ణ గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి విఎస్ఓలు ఎన్టీవిరామ్ కుమార్(వింగ్), సురేంద్ర,ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్ ,ఆలయ పేష్కార్ రామకృష్ణ ఉన్నారు.

### నేటి నుండి

## మెగా డిఎస్సీ-2025

- పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా అభ్యర్థులకు మొత్తం 8 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ
- చిత్తూరు జిల్లాలో 4, చెన్నైలో మరో 4 పరీక్షా కేంద్రాలు
- కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త: జిల్లాలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న మెగా డిఎస్సీ-2025 పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. మెగా డిఎస్సీ-2025 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సమీక్షలో కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ మెగా డిఎస్సీ-2025 ఉపాధ్యాయ అర్హత పరీక్ష శుక్రవారం నుండి ప్రారంభమై జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డిఎస్సీ నిర్వహణ కోసం పక్కాగా అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెగా డిఎస్సీ నిర్వహణలో ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకోవడంలో భాగంగా చెన్నై పరీక్షా కేంద్రంను ఎంచుకున్న అభ్యర్థులకు చెన్నైలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా మెగా డిఎస్సీ అభ్యర్థులకు మొత్తం 8 పరీక్షా కేంద్రాలు వుండగా అందులో చిత్తూరు జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలు, మరో 4 పరీక్షా కేంద్రాలు చెన్నైలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెన్నైలో నిర్వహించే మెగా డిఎస్సీ పరీక్షలను సైతం చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షిస్తాన్నారు. చిత్తూరు జిల్లాలోని 4 పరీక్షా కేంద్రాల్లో 22,046 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానుండగా, చెన్నైలోని 4 పరీక్షా కేంద్రాల్లో 1,484 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డిఎస్సీ పరీక్షలు సజావుగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. అలాగే ఆర్డీఓలు వారి పరిధిలోని మెగా డిఎస్సీ పరీక్షా కేంద్రాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, అన్ని పరీక్షా కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ వుండాలని, పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లతో కూడిన ఎఎన్ఎంలు అందుబాటులో వుండాలని, అభ్యర్థులకు అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వున్నా గ్రీవెన్స్ సెల్ సెంటర్ 90321 85001 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట: కలెక్టర్

తొట్టంబేడు,జూన్ 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలు పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్‌ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. గురువారం తొట్టంబేడు మండలం శివారులోని రౌతు సూరమాలలో పరిశ్రమలకు ఏర్పాటు చేసిన భూములను ఆయన పరిశీలించారు. చెన్నై-విశాఖ తీరం వెంబడిపరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న విషయం విదితమే. బుచ్చినాయుడు కండ్రిగ నుంచి రౌతు సూరమాల మీదుగా నాయుడుపేట రోడ్డుకు లింక్ ఏర్పాటు చేసారు.ఇక్కడ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఇక్కడ పరిశ్రమలకు భూములను కేటాయిస్తున్నారు. పెద్ద పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు జరగనుంది. ఈ భూములకు సంబంధించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కారిడార్ మంచినీటి సరఫరా రవాణా మార్గాలను అడిగి తెలుసుకున్నారు. రాబోవు రోజుల్లో ఇక్కడ అనేక పరిశ్రమలు రానున్నాయి.ఏపిసిసి అధికారులు కేటాయింపులను వివరిస్తూ ఏ ఏ పరిశ్రమలకు కేటాయించారో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ వైజాగ్ చెన్నై పారిశ్రామిక అభివృద్ధి పనులకు సంబంధించి మట్లాడుతూ ఇక్కడ మంచినీటి సరఫరా పనులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. అలాగే రోడ్డు పనులు అర్థాంతరంగా ఆగాయని అయితే కాంట్రాక్టర్లు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తి కావటం అభినందనీయం అన్నారు. అయితే సదుపాయాలు కల్పన పెండింగ్‌లో ఉందని వాటిని వెంటనేపూర్తి చేయుటకు ఆదేశించామన్నారు.కలెక్టర్ వెంకటేశ్వరన్‌తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్ రెడ్డి, ఎపి ఐఐసి డిజడ్ఎం పురుషోత్తం,సర్వేయర్‌సతీష్,తహశీల్దార్ మధుసూదనరావు తదితరులు ఉన్నారు.



రౌతు సూరమాల వద్ద పారిశ్రామిక వాడకు కేటాయించిన భూములను పరిశీలిస్తున్న కలెక్టర్

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్. మౌర్య**



తిరుపతి కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తులో మానవ మనుగడ సాధ్యమవుతుందని, ఇందుకోసం మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సీతమ్మ రోడ్డు నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, కమిషనర్ ఎన్.మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదా శివం, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూదికుమారిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుపతిలో పర్యావరణ పరిరక్షణ కొరకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. 5090 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టామన్నారు. నాటిన మొక్కలను యువకులు, మహిళలు దగ్గరుండి కాపాడుకోవాలనీ అన్నారు. బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్‌తో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై నగరపాలక సంస్థ పరిధిలో 5090 మొక్కలు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో 15 వేలు మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి బాలాజి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పచ్చదనంతోనే

## పర్యావరణ పరిరక్షణ

**- ఎమ్మెల్యే గురజాల , జిల్లా అటవీశాఖ అధికారి భరణిలు**



చిత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త: పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షించడం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని పెంచి పెద్దచేసి పర్యావరణంను కాపాడాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, జిల్లా అటవీశాఖ అధికారిణి భరణిలు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం- వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం చిత్తూరు ఫారెస్ట్ వెస్ట్ రేంజ్‌కు సబంధించి మురకంబట్టు సమీపంలో వున్న నీవా నగరవనంలో ఎమ్మెల్యే గురజాల జగన్మో హన్ నాయుడు, జిల్లా అటవీశాఖ అధికారిణి భరణిలు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, జిల్లా అటవీశాఖ అధికారిణి భరణిలు ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-వన మహోత్సవం -2025 ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. నిత్యావరస వస్తువుల్లో ప్లాస్టిక్ ఒక భాగం అయిపోయిందని, ఉదయం నిద్ర లేచింది మొదలు పాల ప్యాకెట్ నుండి ప్లాస్టిక్ వాడకం ప్రారంభమవుతుందన్నారు. పర్యావ రణంను సంరక్షించడానికి ప్లాస్టిక్ వినియోగంను తగ్గించాలని, పర్యావరణంను సమతుల్యం చేయ డానికి మొక్కలు నాటడం అవసరమన్నారు. వాతావరణంలో మార్పులు వస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని, పంట భూముల్లో అధికంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం ద్వారా భూమి కలుషితం అవుతుందన్నారు. డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ఆర్‌విఎస్ కళాశాల విద్యార్థులు, రెయిన్‌బో ఇంటర్నేషనల్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లాసెట్

**-రాష్ట్ర వ్యాప్తంగా 6002 మంది విద్యార్థులు గైర్హాజరు**



తిరుపతి విద్య, జూన్ 5 ప్రభాతవార్త

తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఏపీ లాసెట్2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 133 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన 3,5ఏళ్ల కోర్సులకు సంబంధించిన లాసెట్ తో పాటు ఖీపీజీ లాసెట్ పరీక్షకు 27,253 మంది హాజరుకావాల్సి ఉండగా 21,251మంది హాజరైనట్లు సెట్ ఛైర్మన్, వీసీ ప్రొఫెసర్ ఉమ తెలిపారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.పరీక్షా కేంద్రాలను కన్వీనర్ ప్రొఫెసర్ సీతాకుమారి, అధికారులు నిరంతరం పర్యవేక్షించారని చెప్పారు.ఈనెల 6న తాత్కాలిక కీ విడుదల చేసి అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత 16వ తేదీన ఫైనల్ కీ విడుదల అవుతుందని, 22న ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## 5 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం : కలెక్టర్

కేవీబీ పురం,జూన్ 5 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలం బైరాజు కండ్రిగ సమీపంలోని అటవీ ప్రాంతంలో నగరవనం పేరుతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న ప్రాంగణంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, ఫారెస్ట్ అధికారులు, జిల్లా అధికారులు కలసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టామని, ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వాములు చేసి ఐదు లక్షల మొక్కలను నాటే ప్రక్రియను పూర్తి చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. తిరుపతి జిల్లాలో దాదాపు ఫారెస్టు 34 శాతం ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాబోయే ఐదు సంవత్సరాల లోనే దాన్ని 40 శాతంకు పెంచే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఏదీ ఏమైనా బైరాజు కండ్రిగ సమీపంలో అటవీ ప్రాంతంలో నగర వనం పేరుతో ఏర్పాటు చేసిన పర్యాటక కేంద్రం భవిష్యత్‌లో ఆ ప్రాంత ప్రజలకే కాకుండా ఇతర ప్రాంత ప్రజలకు కూడా ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా అవుతుందని తెలిపారు. ఇక్కడ చిన్న పిల్లలు ఆడుకునే ప్లే గ్రౌండ్, అద్భుతమైన పార్కుతో పాటు వాటర్ బోటింగ్ కూడా ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. చిత్తూరు జిల్లాలో 35 శాతం రాష్ట్ర స్థాయిలోనే చెట్ల మొక్కలు నాటడంలో ముందున్నామని జిల్లా కలెక్టర్ జిల్లా ఫారెస్టు అధికారులు పేర్కొన్నారు. కేవీబీ పురం మండలంలోని బైరాజు కండ్రిగ పంచాయతీ గిరిజన కాలనీ పక్కనే ఉన్న ఒక టూరిజం మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ఫారెస్టు అధికారులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో జిల్లా డీఎఫ్‌వో మండలస్థాయి అధికారులు, ఎంపీడీవో మాలతి, ఎంఈవో లక్ష్మిపతి, ఏపీవో, మండలపార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీసెల్ నాయకులు మొగిలి మునస్వామి యాదవ్, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు గోపినాథ్‌రెడ్డి, తెరణి జయరామ్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలాజీ, వెంకటేశులు, తదితర సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని డికెపల్లి, కంగుంది పంచాయతీలో అటవీశాఖ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్‌లు ఈదఫా రాష్ట్రంలో ఐదు లక్షల మొక్కల పెంపక ఒకు పిలుపునిచ్చారన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని స ంరక్షించాల్సిన బాధ్యత సైతం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో మరింత విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.కడ పి.డి. వికాస్ మర్మత్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు చెట్లను విరివిగా నాటి పెంచాలని పేర్కొన్నారు.కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర మ్మత్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో జయశంకర్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం,కడ సభ్యురాలు సుగుణమ్మ, కార్పోరేషన్ డైరెక్టర్‌వేణుగోపాల్,ఎఇ ఆంజనేయులు, డిఆర్వోలు పుల్లయ్య, సమీర్ బాషా, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్‌కు ఘన సన్మానం

కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర విద్య,సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం రాజశేఖర్‌ను కుప్పం తెదేపా శ్రేణులు ఘనంగా సత్కరించాయి. గురువారం ఆయన విజయవాడలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయనను కుప్పం నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్దాము,జాకీర్, యువనేత హర్షధర్మతేజ, నేతలు దివాకర్, షరీఫ్, మునాఫ్, రాజే ంద్ర, చెక్కునత్తం మణి, ఉమాపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలునాటుదాం..పర్యావరణాన్ని కాపాడుదాం

– కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్



**కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త** గ్లోబల్ వార్మింగ్‌తో ప్రపంచం సతమతమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క రూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కెఇసిలో ఆయన వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ ప్రకృతితో కలసి జీవిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, ఆర్అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండరామయ్య, లైబ్రేరియన్ శరవణ, ఎన్ఎస్ఎస్ పిఓ మాధవన్, కోఆర్డినేటర్ గంగాధరన్, పిఆర్వో ప్రవీణ్‌కుమార్, హెచ్ఒడిలు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్లు

కుప్పంరూరల్, జూన్ 5 ప్రభాతవార్త



మండలంలోని మొట్లచేను తొట్లమాంబ ఆలయం, మారెమ్మ గుడి కొటాలు గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారంకు ప్రభుత్వంచే వేయించిన నూతన బోర్లను గురువారం మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాలతో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తొట్లమాంబ జాతర సందర్భంగా ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సైతం నూతన బోరు ఏర్పాటుచేశామన్నారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జీడూరు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ పనులు పరిశీలించారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, నేతలు శశికుమార్, ఎతిరాజులు, శివకుమార్, సంతానం, పళని, మనోహర్, రాజ్‌కుమార్, విభూషణ్, రాజా, శ్రీనివాసులు, గోవిందప్ప, వెంకటేష్, చిన్నతంబి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలి

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక




**చిత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త:** భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించడానికి ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్ద ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జిల్లా న్యాయమూర్తులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ వాతావరణ పరిరక్షణ ప్రస్తుతం అందరికి సవాల్‌గా మారిందన్నారు. పెద్ద ఎత్తున పచ్చదనం వుంటే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించుకుంటామని, మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగం అయిపోయిందని, ప్రతిరోజు ప్లాస్టిక్ వాడకం తప్పడం లేదన్నారు. పర్యావరణంను రక్షించుకోవడానికి ప్లాస్టిక్ వినియోగంను తగ్గించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ పరిరక్షణ శాఖ అధికారులు రాజశేఖర్, కుమార్, జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించి ఇక్కడి నుండి కదలండి

– మండల మీట్‌లో భీష్మించిన అధికార పార్టీ సర్పంచ్

**యాదమరి, జూన్ 5 ప్రభాతవార్త:** మీరు పనులు చేయమంటే చేశాము. పనులు చేసి ఆరు నెలలు పూర్తయినా ఇప్పటి వరకు బిల్లులు రాని పరిస్థితి. ఎప్పుడు అడిగినా బిల్లులు ఇంకా మంజూరు కాలేదని సమాధానం ఇస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించి ఇక్కడి నుండి కదలండి అంటూ తెల్లరాళ్ళపల్లి సర్పంచ్ భజలింగం భీష్మించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి సురేష్ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పనులు చేపట్టమని చెప్తేనే పనులు చేశాము. ఇప్పుడు ఆ అధికారులే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎపిఓ సంధ్యారాణి మాట్లాడుతూ ఉపాధి పెండింగ్ పనుల బిల్లుల చెల్లింపుకు 1,100 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, ఈ నిధులు త్వరలో పనులు చేపట్టి పూర్తి చేసిన కాంట్రాక్టర్ల బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో మంచినీటి బోర్లకు వెళ్ళే విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు గుర్రైనా నెలలు తరబడి మరమ్మత్తులు చేపట్టడం లేదని సభ్యులు ట్రాన్స్‌కో అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వేణు, తహసిల్దారు పార్థసారధి, వైస్ ఎంపిపి రవీంద్రయాదవ్, వివిధ శాఖల మండల అధికారులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పక్కాగా చర్యలు

**పెనుమూరు, జూన్ 5 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని డ్వామా పిడి రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం డ్వామా పిడి రవికుమార్ గుంటుపల్లి గ్రామంలో మొక్కలే నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో భాగంగా శ్రామికులు ఫారం పాండ్ల గట్ల మీద మొక్కలను నాటాలన్నారు. అలాగే రైతులు పొలాల సరిహద్దుల చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పిడి రవికుమార్ గ్రామంలో కొన్ని చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపిడి డాక్టర్ సుబ్రమణ్యం, ఎపిఓ గుణశేఖర్, టిఎఓ పరదేశి, రాఘవేంద్ర, జెఇఇ అనూష తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు

పూతలపట్టు, జూన్ 5, ప్రభాతవార్త



పూతలపట్టు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు గురువారం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. మండల ఎంఈఓ వాసుదేవన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా సరస్వతి దేవికి చిత్రపటానికి పూలమాలలు వేసి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీన నుంచి జూన్ 6 తేదీ వరకు ముగించేటువంటి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముగింపు వేడుకలు, బహుమతి ప్రధానోత్సవం, జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమంలో, దాదాపు 18 అంశాల పైన నేర్పించడం చాలా అద్భుతం. పిల్లల్ని పలు అంశాలలో పలు ప్రశ్నలు వేశారు, చెస్ నేర్పించడంలో, యోగ నేర్పించడంలో, హ్యాండ్ రైటింగ్ చదవడం రాయడం, డ్రాయింగ్ నేర్పించడం, వ్యాసరచనలు ఎలా రాయాలి నేర్పించడం, జీకే బిట్స్ కరెంట్ అఫైర్స్ అదేవిధంగా స్పోకెన్ ఇంగ్లీష్ అదే విధంగా సంగీతం పాటలు డాన్స్ కోలాటం, ఇంగ్లీష్ గ్రామర్ మాథ్స్ ఆర్ట్ క్రాఫ్ట్, ఇలా ఇతర ఇతర అంశాల పైన వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చాలా చక్కగా సమాధానం చెప్పినందున చాలా ఆనందపడ్డారు.అదేవిధంగా ఏపిటిఎఫ్ అధ్యక్షులు చెంగల్ రాయుడు మందడి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి 1000 రూపాయలు బహుమతిగా ఇచ్చారు డ్రాయింగ్ పోటీలు ప్రైజ్ 750 రూపాయలు ఇచ్చారు, పాటలు డాన్సులు అన్ని రంగాల్లో బాగా రాణించిన థర్డ్ ప్రైజ్ 500 రూపాయలు ఇచ్చారు. 30 మంది విద్యార్థులకు ప్రైజ్ మనీ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ స్టాఫ్ సెక్రటరీ కృష్ణమూర్తి, గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు, పి కొత్తకోట హై స్కూల్ టీచర్ హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం

– సోమల మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ నాయుడు

సోమల, జూన్ 5, ప్రభాతవార్త



వేరుశనగ సాగు చేసే రైతులందరికీ రాయితీ ధరతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కరణం శ్రీనివాస నాయుడు పేర్కొన్నారు. గురువారం ఇది పెంట ఆర్బికె సెంటర్ వద్ద వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవలసిన పనిలేదని అర్హులైన వారందరికీ విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పెంట చెరువు సాగునీటి సంఘ అధ్యక్షుడు బోస్, మాజీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, శివయ్య నాయుడు, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగిద్దాం

– సోమల, జూన్ 6, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు తమవంతు కృషి చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు హేమగిరి రాయల్ అన్నారు. పెద్దప్పరపల్లి పాఠశాలల వద్ద సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని అటవీ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కల పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అటవీ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, బాలాజీ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్‌కె కళాశాల విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

**చిత్తూరురూరల్, జూన్ 5 ప్రభాతవార్త:** చిత్తూరు పట్టణంలోని ఆర్‌కె కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇంటర్ విద్యామండలి ప్రకటించిన ప్రతిభా అవార్డులకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డికె బద్రీనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంఇసి గ్రూపు నందు అత్యధిక మార్కులు సాధించిన కె. పవిత్రసాయి 1000గారు 977మార్కులు, యస్. వాగిస్వరన్ 945 మార్కులతో ఎంపికయ్యారని, వీరు త్వరలో జరగబోయే ప్రతిభా అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కాగా ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బద్రీనారాయణతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమేష్‌బాబు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

చిత్తూరురూరల్, జూన్ 5 ప్రభాతవార్త:

జిల్లా బాలభవన్ ఆద్వర్యంలో ఏప్రిల్ 22వ తేది ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరం జూన్5వ తేదిన ముగిసినట్లు జిల్లా బాలభవన్ పర్యవేక్షకులు కె. రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం బిఎస్ కన్నన్ పాఠశాల నందు జరిగిన ముగింపు ఉత్సవాలకు హాజరైన డివైఇవో ఎన్. ఇందిరా మాట్లాడుతూ కాలాన్ని వృదా చేయకుండా ఎంతో ఉత్సాహంగా చదువుతో పాటు చిత్ర కళలను నేర్చుకుంటున్న విద్యార్థులను అభినందించారు. జిల్లా బాలభవన్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో చిత్రలేఖనం పోటీలలో పాల్గొని అవార్డులు, బంగారు, వెండి పథకాలు సాధించారన్నారు. అనంతరం విద్యార్థులు చిత్రించిన కళలను చూసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలభవన్ పర్యవేక్షకులు రామచంద్రారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అరాచకం నుంచి ఆదర్శపాలన వైపుకు కూటమి ప్రభుత్వం

చౌడేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త



ఆరాచకం నుంచి ఆదర్శపాలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని జనసేనపార్టీ నాయకుడు గందోడి చరణ్ రాయల్ అన్నారు. రాష్ట్ర ప్రజలు వైకాపాను గద్దెదించి యేడాది అయిన సందర్భంగా తేదేపా, జనసేన పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సంయుక్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజారంజక పాలనలో అందరూ సుఖశాంతులతో వున్నారన్నారు. అనంతరం టపాకాయలు పేల్చి దీపావళిని గుర్తు చేసారు. జనసేన నాయకులు నరేష్, రాఖీ, గణశ్యాం, మురళీ, మునీంద్ర, సురేష్, నాగార్జున, అనిల్, తేదేపా నాయకులు కార్తీక్, హరి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినంకు ఆర్డీఓచే స్థల పరిశీలన

చౌడేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త



ఈనెల 9న జరగబోయే యోగాదినంకు పలమనేరు ఆర్డీఓ భవానీ స్థలాన్ని పరిశీలించారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మను దర్శించుకొని తర్వాత గంగాపురంలోని గోశాల వద్ద స్థలాన్ని పరిశీలించారు. దాదాపు 2వేల మంది యోగాసనాలు వేసే విధంగా స్థలముండాలన్న చర్యలు తీసుకొన్నారు. తహశీల్దార్ హనుమంతు, ఎంపిడిఓ లీలామాధవి, ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, వెలుగు ఎపిఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చౌడేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని తహశీల్దార్ హనుమంతు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శక్తిక్షేత్రం బోయకొండలో మొక్కలు నాటారు. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అడవులకు అగ్గి జీవణ ప్రమాణాలు బుగ్గి అవుతాయన్నారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ మొక్కలు నాటారు. ఎంపిడిఓ లీలామాధవి, ప్రిన్సిపాల్ జయప్రకాష్, బాలాజీ, అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఘనంగా చెంచుగుడి మహాభారత ధ్వజారోహణం

వెదురుకుప్పం, జూన్ 5 ప్రభాతవార్త :



మండలంలోని చెంచుగుడి మహాభారతం వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణం కార్యక్రమంలో ప్రారంభించారు. ఆలయం వద్ద చలువ పందిరిలు వేసి విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఆలయం శుద్ధి చేసి పురోహితుల వేదమంత్రాలు, మంగళవాద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు, శ్రీకృష్ణ, పంచపాండవుల మూలవిరాట్, ఉత్సవమూర్తులకు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. కార్యక్రమంలో ఉభయదాతలు తిరుమలయ్యపల్లె ఎంపిటిసి సభ్యులుహరివిజయశేఖర్ రెడ్డి ఉభయదాతలుగా వ్యవహారించారు.ఆలయ ధర్మకర్త వెంకట్రామి రెడ్డి,కార్యనిర్వహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలపై అవగాహన అవసరం

– ఐసిడిఎస్ సీడీపీవో పద్మసునంద

వెదురుకుప్పం, జూన్ 5 ప్రభాతవార్త :



చిన్నారుల ఎదుగుదల పై తల్లులకు అవగాహన కల్పించాలని కార్వేటినగరం ఐసిడిఎస్ సీడీపీవో పద్మసునంద పేర్కొన్నారు. మండల కేంద్రంలోగల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల పెరుగుదలకు మంచి పౌష్టిహారం అందజేయాలని చెప్పారు. పుట్టిన శిశువుకు తల్లిపాలు ఆరోగ్యంతో పాటు పోషకాహారం అందిస్తుందన్నారు. నవజాతశిశువులకుతల్లులు పాలిచ్చే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. అంగన్‌వాడి కేంద్రాలలో నమోదు పెంచి ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు.సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామి ఉత్సవాల్లో శ్రీకారం సినిమా డైరెక్టర్

వెదురుకుప్పం, జూన్ 5 ప్రభాతవార్త :

మండలంలోని పెరుమాళ్ళపల్లె గ్రామంలో శ్రీకోదండ రామాలయం సంప్రోక్షణ మహాకుంభాభిషేకం పురష్కరించుకుని శ్రీకారం సినిమా డైరెక్టర్ బోడి రెడ్డి కిషోర్ రెడ్డి దంపతులు గురువారం హాజరైన్నారు. ఆలయధర్మకర్త రాంప్రసాద్ రెడ్డి, కార్యనిర్వహక కమిటీ సభ్యులు బండి శశిఆనంద రెడ్డిలు ఆలయ మర్యాదపూర్వకంగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులచే ఆశీస్సులు అందించారు. అనంతరం తీర్థప్రసాదాలు, స్వామివారి జ్ఞాప్తిక అందజేశారు. తాను పుట్టి పెరిగిన గ్రామంలో ఆలయ సంప్రోక్షణ మహాకుంభాభిషేకం జరుగుతుండటంతో అందరిని పలకరించడంకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన భూమిని కాపాడుకుందాం

పుంగనూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణాన్ని సంరక్షించుకొని భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టీ అయూబ్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో మొక్కలు నాటే ఈ కార్యక్రమం చేపట్టారు. మునిసిపల్ కమీషనర్ మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు సీవీ రమణా రెడ్డి మొక్కలు నాటారు. ప్రతిరోజు మొక్కలు నాటడం వలన భూమి శ్రేయస్సు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజల పాల్గొన్నారు.

## సమాజం కోసమే జీవితం అంకితం

– రామచంద్ర యాదవ్

పుంగనూరు, జూన్ 5, ప్రభాతవార్త



సమాజం కోసమే తన జీవితం అంకితం చేసేందుకు కట్టుబడి ఉండాలని భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. గురువారం రామచంద్ర యాదవ్ కుమారుడు నాని పుట్టినరోజు సందర్భంగా ఆయన పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పేద కుటుంబం నుంచి వచ్చిన తాను, తన చుట్టూ ఉన్న ప్రజలను సమాజాన్ని ఉన్నతిలోకి తీసుకురావడానికి కంకణం కట్టుకున్నానన్నారు. పేదరికాన్ని కసితో జయించి, ఉన్నతిలోకి ఎదిగి, సమాజంలో రాజకీయ ప్రక్షాళనకు, పేదరికం రూపుమాపేందుకు బద్ధుడై ముందుకు సాగుతున్నానని తెలిపారు. పేదలకు రైతులకు మహిళలకు సేవ చేసేందుకు తాను ఉపక్రమిస్తే తనను రాజకీయ నాయకులు అడ్డుకున్నారని, అందుకే వారి రాజకీయ గమ్యానికి చెక్ పెట్టేందుకే తాను సిద్ధపడ్డానని తెలిపారు. నాని పుట్టినరోజు సందర్భంగా జరిగిన వేడుకలలో పేదలకు ఉచిత సేవలు అందజేశారు. బిసివై పార్టీ రాష్ట్ర పరిశీలకుడు చనకంటి సాంబమూర్తి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

పూతలపట్టు, జూన్ 5, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకుని ప్రిన్సిపాల్ వి రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు జీవి సత్యనారాయణ, మాట్లాడుతూ ఊపిరి పోసేది తల్లి ఊపిరిని ఇచ్చేది చెట్టు అంటూ మొక్కలు నాటడం జరిగింది. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటి వాటిని పోషించి రచించాలని బాగా పెంచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆద్య పకులు గోవిందం, సతీష్ కుమార్, అహ్మద్ భాషా, విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరురూరల్, జూన్ 5 ప్రభాతవార్త:** చిత్తూరు నగరం, లక్ష్మీనగర్ కాలనీలోని ప్రజాదర్బార్‌లో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వినతి పత్రంతో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్‌తప్పనిసరిగా తీసుకొనిరావాలని సూచించారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సంబంధితశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## వైభవంగా చక్రస్నానం

**యాదమరి, జూన్ 5 ప్రభాతవార్త:** యాదమరి శ్రీవరదరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చక్రస్నానం వైభవంగా ముగిసింది. శ్రీవరదరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం వేద పండితులు మూలవర్లకు పుష్పకైంకర్యాలు నిర్వహించి దేవుడికి అభిషేక కార్యక్రమం చేపట్టారు. అభిషేకం అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం 3 గంటలకు ఉత్సవ మూర్తులను సుగంధ పుష్పాలతో అలంకరించి ఆలయం సమీపంలో త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన కొలనులో చక్రస్నానం నిర్వహించారు. భక్తులు కొలనులోని నీటిని తీసుకుని తలపై చల్లుకున్నారు. అనంతరం రాత్రి పుణ్యకోటి విమానంలో యాదమరి మాడవీధుల్లో స్వామివారు విహరించారు.

## ప్రతి ఇంటి వద్ద మొక్కలు పెంపకం

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు

చిత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పుత్తూరు రోడ్డులో ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుతో పాటు కమీషనర్ నరసింహప్రసాద్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డిలు మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఎంఇ వెంకటరామిరెడ్డి, సిఎంఎం వెంకటరమణ, డిఇ శ్రావణి, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, స్థానిక నాయకులు, ఎఇలు, వార్డు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

వి.కోట, జూన్ 5 ప్రభాతవార్త స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరానికి హాజరై వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు గురువారం ఎస్సై జావీద్ బాషా బహుమతులు అందించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మహ్మద్ వహాబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొరివిమాకులపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం

రామకుప్పం, జూన్ 5 ప్రభాతవార్త: పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొరివిమాకులపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, పాఠశాల ఆవరణ, పిహెచ్‌సి కేంద్రం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ రఫీ, తెలుగుయువత అధ్యక్షుడు విశ్వనాథ్, నేతలు ప్రభాకర్, సోమప్ప, నారాయణస్వామి, వేణు, కుమార్, స్వామి పాల్గొన్నారు. వేరుసెనగవిత్తనాలు పంపిణీ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత....

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి..



. రేణిగుంట జూన్ 5 ప్రభాతవార్త

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేణిగుంట పట్టణం శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రాంగణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు గురువారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యత పర్యావరణాన్ని కాపాడమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే భావితరాలు జీవించడం కోసం మెడకు ఆక్సిజన్ సిలిండర్ కట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రమణ్యరెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి మాజీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, రేణిగుంట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్పనాదం, కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, జిల్లా రైతు నాయకులు మునిస్వామి నాయుడు, టిడిపి సీనియర్ నేతలు కొరియర్ రవి, నవాబు, కాకి భాస్కర్, టిడిపి మండల ఎస్సీ సెల్ కన్వీనర్ శేషాద్రి, అగ్రహారం భాస్కర్ రెడ్డి, తూకివాకం మాజీ సర్పంచ్ భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ డాక్టర్ మర్దాల రవిబాబు మొక్కలు నాటారు. ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మొక్కలు నాటారు. టిడిపి యువనేత ఎంజిరెడ్డి తమ మిత్రబృందంతో కలిసి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## వేడుకగా విగ్రహ ప్రతిష్ట



సదం, మే 5, ప్రభాతవార్త మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ హెచ్ఎం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పూజల్లో పాల్గొన్నారు. వేదపండితులు శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట చేశారు. ఎమ్మెల్యేని ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైఎస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి. సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ బాబురెడ్డి, హరినాథ్ రెడ్డి, చిన్న రమణ, రమేష్ రెడ్డి, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, షబ్బీర్, గిరిధర్ రెడ్డి, శివారెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం రుచిగా పెట్టాలి

సదుం, మే 5, ప్రభాతవార్త

మధ్యాహ్నం భోజనం రుచిగా పెట్టాలని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన నిర్వహణకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా పాఠశాల నందు సంసిద్ధత కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని మరియు పాఠశాలల్లోని వంటగదులను భోజనాలు తయారు చేసే వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన సన్నబియ్యంతోనే మధ్యాహ్న భోజనం పిల్లలకు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ టు దామోదర, మండలంలోని మధ్యాహ్నం భోజన నిర్వాహకులు ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీరాములు నాయక్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పిచికారితో నీటి ఆదా: వ్యవసాయానికి అండ

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్



**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త** మారుతున్నవాతావరణం దృష్ట్యా వ్యవసాయంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని కాబట్టి వ్యవసాయంలోసమూలమార్పులుతీసుకురావటానికి రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. గురువారం ఆయన శ్రీకాళహస్తిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో డ్రోన్ల వినియోగానికి సంబంధించి పరిశీలించారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరైన కలెక్టర్ శ్రీకాళహస్తికి సమీపంలోని ఐదు కిలో మీటర్ల దూరంలోని పార్లపల్లికి చెందిన దామోదర్‌రెడ్డి అనే రైతుకు అందించే డ్రోన్ పరికరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగించి ఖర్చు తగ్గించుకోవచ్చున్నారు. అంతేకాక సమయం ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పరిపాలనలో గతంలో స్ప్రింకర్ల వ్యవసాయానికి శ్రీకారం చుట్టారని ప్రస్తుతం డ్రోన్ల వ్యవసాయాన్ని ప్రోత్సహించి నీటిని ఆదాతో పాటు సమయాన్ని తగ్గించుకొనుటకు అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. సంప్రదాయ పద్దతిలో పురుగుల మందు పిచికారి చేయటం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హానీ ఉండదన్నారు. వ్యవసాయశాఖ డ్రోన్ల ఉపయోగానికి సంబంధించి చైతన్య పరచుటకు 'డ్రోన్లవాడకంపైఅవగాహన'సదస్సులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్‌తోపాటుఆర్‌డిఓభానుప్రకాష్‌రెడ్డి, వ్యవసాయఅధికారులుసుధాకర్‌రెడ్డి, భారతి తదితరులుపాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం..

**పుత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దామనే నినాదంతో ప్రస్తుత ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వి.వీరయ్య తెలిపారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం డిగ్రీ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణప్రజలందరి కర్తవ్యమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజనీతి, భౌతిక శాస్త్రాల అధ్యాపకులునాగేశ్వరరావు, టి. రఘురామన్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసివిద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## వైభవంగా గంగజాతర వేడుకలు



**నిండ్ర, జూన్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం గంగజాతర వేడుకలు ఘనంగా జరిగింది. గంగజాతర పరష్కరించుకొని అదివారం గ్రామంలోని ప్రజలు గ్రామదేవతలకు పూజలునిర్వహించినారు. మంగళవారం గంగమ్మకు చాటింపు చేయించి, బుదవారం అంబిలిపోసి, రాత్రి గంగమ్మను గ్రామ వీదులలో అలంకారంతో ఊరెగింపు చేసి, గురువారం గంగమ్మ ఎదుటదుట కుంబం అన్నం వేసి గ్రామ ప్రజలకు పంచుతారు. ఈసందర్బంగా గ్రామంలో అన్ని వీదులలో విద్యుత్ దీపాలంకారం శోభాయమానంగా అలంకరించినారు. గంగమ్మవేడుకలకు మాజీ మంత్రివర్యులు ఆర్‌కె రోజా గంగమ్మ దర్శించుకొని పూజలు నిర్వహించినారు. గంగమ్మ తిరునాళ్ళుకు చుట్టుపక్కల గ్రామల నుంచి పెద్దఎత్తున ప్రజలు పాల్గోని మొక్కులు

## పాండవుల గ్రామోత్సవం



**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త** ఏర్పేడు మండలం పాతవీరాపురం గ్రామంలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాల్లో భాగంగా గురువారం పాండవుల ఊరేగింపు జరిపారు. ఇక్కడ 51వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో హరికథా కాలక్షేపంలో అరణ్యపర్వం ఘట్టం కన్నులు కట్టినట్లు నిర్వహించారు. గ్రామోత్సవంలో ఇంటింటి వద్ద హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మంజుల మాజీ జెడ్‌పిటిసి మునిరంగారెడ్డి, మాజీ ఎంపిటిసి మునిరత్నం రెడ్డి, ఆలయ చైర్మెన్ కొంగరకృష్ణారెడ్డి, ఆలయ పూజారి రవి, కాయం దొరస్వామి, కావలి బాలాజి రెడ్డి, మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలవనంలో చెట్లు నాటిన ఎస్‌సివి

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాలవనంలో మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు వారి సహచరులు గోపాలవనంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటారు. కాగా పరిసరాల్లోని వారికి మొక్కలను నాటారు. కాగా ఆయన తనయుడు ఎస్‌సివి దిలిప్‌నాయుడు వాడ వాడల్లో చెట్లు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌సివి కిరణ్, గోగినేని భాస్కర్‌నాయుడు, జానకిరామానాయుడు, గోపినాయుడు, సుబ్రమణ్యం యాదవ్, సుదర్శనం నాయుడు, ఢిల్లి ప్రతాప్, కయ్యూరి శివ, మధు, గాలిసుబ్రమణ్యం, పసల బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త** ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట లో గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల, తెలుగుదేశం నాయకులు సంయుక్తంగా కళాశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పచ్చదనంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చుననిఅలాగే వర్షాలు కురవటానికి అవకాశం ఉంటుందని, స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఒక మొక్క నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో లెక్చరర్లు ఉమా, వెంకటసురేష్, ఎంపిటిసి మునిరాజు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, తెలుగుదేశం నాయకులు అర్జున్‌బాబు, రవికుమార్, జాఫర్, శ్రీనుసురకవి, దోరకృష్ణ, సుబ్రమణ్యంరెడ్డి, రమణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు,పారిశుద్యం,విద్యుత్ సౌకర్యం కల్పించాలి

### యంపిపి దీపా జలంధర్‌రాజు




**నిండ్ర, జూన్ 5 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ పంచాయితీలలో ప్రజల సమస్యలలో ముఖ్యమై నదైన త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొవాలని యంపిపి దీపాజలంధర్‌రాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం జరిగింది. వేసవికాలం వుండడం వలన గ్రామాలలో మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయవలసి వుందని అన్నారు. గ్రామసర్పంచ్‌లు తమ గ్రామంలోని సమస్యల గురించి సంబందిత అధికారులకు తెలియజేసారు. కార్యక్రమంలో యంపిడిఓ శివప్రసాద్‌వర్మ, మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు ,ఎపియం నరసింహాలు, ఎఓ చంద్రశేఖర్, యంపిటిసిలు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, విజయ, విజేష్, శుభరామ్, సర్పంచ్‌లు బాలక్రిష్ణమరాజు, కేశవులు, గౌరి, జయంతి, కో ఆప్షన్ మెంబరు అనిల్, పంచా యితీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు, మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## బండారుపల్లిలో వనమహోత్సవం



**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మ ండలం బండారుపల్లి గ్రామంలో గురువారం వనమహోత్సవం కార్యక్రమాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు పార్టీ నాయకులు స్పందించారు. పచ్చదనాన్ని పరచుటకు చెట్లు నాటే కార్యక్రమాలను చేపట్టారు. బిసి నాయకుడు రెడ్డివారి గురువారెడ్డి స్వగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాల్లో ఉపాధ్యాయుల్ని భాగస్వాముల్ని చేసారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులను భాగస్వాముల్ని చేసి గురువారెడ్డి చెట్లను నాటారు. పూజలు జరిపారు.

## శ్రీకాళహస్తి మండలంలోని వాడ వాడల్లో . . .



**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని వాడ వాడల్లో తెలుగుదేశం నాయకులు బొల్లినేని జగన్నాధం నాయుడు, కామేష్‌యాదవ్‌ల పర్యవేక్షణలో వనమహోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారు లు జవాబుదారి తనంతో చెట్లు నాటే కార్యక్రమాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. మండలంలోని రామలింగాపురం అంగన్‌వాడి, రాచగున్నేరిలోని పాఠశాలల వద్ద చెట్లు నాటారు. ఈకార్యక్రమాల్లో రాచగున్నేరి సర్పంచ్ నర్రభార్గవి, మోహన్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి గోవిందస్వామి, రామాలింగాపురం అంగన్‌వాడి టీచర్ గ్రామస్థులు అధ్వర్యంలో పెద్ద ఎత్తున చెట్లు నాటి అడవులను సామాజికాభివృద్దికి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపు నిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**వడమాలపేట, జూన్ 5 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వడమాలపేట ఎంఎ డీవో శేషగిరిరావు పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలో 18 పంచాయతీల్లో పారిశుధ్యం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట పంచాయతీ కార్యదర్శి రితీష్, ఏపీవో హంసవేణి, టీడీపీ సర్పంచ్ మునెమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రోజారమణి, టీడీపీ నాయకులు ధనంజయులునాయుడు, వెంకటయ్య, శివరాయల్, ముని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమణలో కలియంబాకం చెరువు

### – లబోదిబోమంటున్న ఆయకట్టు రైతులు



**విజయపురం, జూన్ 5 ప్రభాతవార్త:** మండలంలోని కళియంబాకం చెరువు ఆక్రమణకు గురవుతోందని ఆయకట్టు రైతులు పలువురు ఆరోపిస్తున్నారు. చెరువు విస్తీర్ణం 95 ఎకరాలు ఉండగా అందులో సుమారు 30 ఎకరాలు ఆక్రమించి పలువురు రైతులు సాగు చేసుకుంటున్నారని, దీని వల్ల నీట నిల్వ తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక వర్షం కురిసి చెరువు నిండినప్పుడు సాగు చేసిన పంటలు నష్టపోతాయని చెరువు కట్టను తెగ్గొట్టే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ చెరువు నీళ్ల సుమారు 55 ఎకరాలు పొరుదల ఉందని, ఆక్రమణకు గురై చెరువు విస్తీర్ణం తగ్గిపోతుందని అంటున్నారు. ఆక్రమణలను తక్షణమే తొలగించి చెరువు విస్తీర్ణాన్ని యథాతథంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్పీ డబ్ల్యు డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**తిరుపతి విద్య, జూన్ 5 ప్రభాత వార్త** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాల, అటవీశాఖ, ఆంధ్ర ప్రదేశ్, తిరుమల తిరుపతి దేవస్థానం వారి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ మరియు వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా.బి జ్యోతి మాట్లాడుతూ చెట్లు పర్యావరణానికి దేవుళ్ళు, అవి హానికర వాయువులను గ్రహించి జంతువులకు, మానవాళికి ప్రాణవాయువును అందజేస్తాయి. చెట్లు వన్య ప్రాణులకు ఆవాసాన్ని, ఆహారాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సుప్రియ అధ్యాపకులు డా.బి లక్ష్మి, డా.బి మమత, డా.పి శ్రీలత, డా.కే కోకిల, ఎకో క్లబ్ సభ్యులు డా.ఎన్ వరప్రసూన, టి హేమలత, అధ్యాపకేతర సిబ్బందివి శాంతి, టీ త్యాగరాజులు, డా. పుష్పలత, పి నీరజ, ఎం మంజుల, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**పాకాల, జూన్ 5, ప్రభాతవార్త** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాకాల మండలం కావలివారిపల్లి గ్రామం నందు గురువారం రోజున వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డే పురస్కరించుకొని గ్రామము నందు చెట్లను నాటారు. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ చెంగల్ రాయలు, సావిత్రి అటవీశాఖ అధికారులైన సుభాషిని, గీత, పంచాయతీ సెక్రటరీ, శివకుమార్, శశిధర్, గుణశేఖర్, నాదముని. సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

## పర్యావరణ పరిరక్షణతో పరిపూర్ణ ఆరోగ్యం

### టిడిపి పట్టణ అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి



**చంద్రగిరి, జూన్ 5 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణతో పరిపూర్ణ ఆరోగ్యం లభించగలదని టిడిపి పట్టణ అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గురువారం ఆయన శ్రీపద్మావతి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ రెడ్డితో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాస పరిసరాలలో, వ్యవసాయ భూములలో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని కోరారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఏడాదికి ఒకమారు వచ్చే పర్యావరణ దినోత్సవం రోజున బాధ్యతతో ఒకరు కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, ఎంపిడిఓ శేఖర్, ఈఓఆర్‌డి వెంకటరత్నం, ఏపిఓ భార్గవి, కార్యదర్శులు లావణ్య, పాహిమా, పంచాయతీ క్లర్క్ ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జి.విజయలక్ష్మికి డాక్టరేట్

**తిరుపతి విద్య, జూన్ 5 ప్రభాత వార్త**



కర్నూలు కెవిఆర్ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జి.విజయలక్ష్మి డాక్టరేట్ డిగ్రీ ఇచ్చినట్లు యస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. విజయలక్ష్మి ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి, మరియు పురావస్తు విభాగంలో "తమిళనాడులో తెలుగుశాసనాలు సామాజిక ,సాంస్కృతిక అధ్యయనంబి అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా ఆచార్య నాగోలుకృష్ణారెడ్డి వ్యవహరించారు. మొదటిసారిగా విజయలక్ష్మి తమిళనాడులో ని తెలుగుశాసనా లు అధ్యయనం చేసి అనేక సామాజిక, సాంస్కృతిక అంశాలను వెలుగులోకి తెచ్చారు. ఆ దిశగా విజయలక్ష్మి మొదటిసారి గాచరిత్రఅధ్యయనం లో ఒక కొత్త కోణాన్ని పరిశోధనా అంశంగా ఎన్నుకొని మార్గ దర్శకురాలు అయింది.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటండి..!

**నారాయణవనం, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతకు దోహదప డాలని జడ్పీటిసి, చిత్తూరు జిల్లా ఉమ్మడి జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో, భీమునిచెరువు గ్రామంలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను పాటించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుణశేఖర్, తహశీల్దార్ జయరాములు, ఎంఈఓ-2 జనార్ధన్ రాజు, నారాయణవనం సర్పంచ్ కె.జి.శారదమ్మ గణేశన్, భీమునిచెరువు సర్పంచ్ డి.ఆర్ముగం, నారాయణవనం ఈఓ షణ్ముగం, భీమునిచెరువు కార్యదర్శి సుజన, ఏపిఓ సుకన్య, ఏపిఎం మమత, నాయకులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ హరితాంధ్రను తీర్చి దిద్దుకుందాం!

### వాడ వాడల్లో చెట్లు నాటిన నాయకులు, అధికారులు



**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త** స్వచ్ఛ హరితాంధ్రను తీర్చి దిద్దుకుందాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుం దామంటూ ఊరూ వాడ నాయకులు, అధికారులు చెట్లు నాటినారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుపిలుపుమేరకుతెలుగుదేశంవర్గాలు కదిలాయి. అధికారులను భాగస్వాముల్ని చేసుకుంటూ చెట్లు నాటారు. వనమహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు సారధ్యంలో తెలుగుదేశం వర్గాలు కదిలాయి. మున్సి పల్‌కార్యాలయం, తెలుగుగంగకాలనీల్లోచెట్లునాటారు. ఈ సందర్భంగా నాయకులు స్వచ్ఛహరితాంధ్ర కోసంఅడుగేద్దాం, ప్లాస్టిక్‌పెను భూతాన్ని తరిమేద్దాం, ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం అంటూ నినాదాలు చేసారు. ఇన్‌చార్జి కమిషనర్, మున్సిపల్ ఎఇఇ ,మెప్మా సిబ్బంది, తెలుగుదేశం నాయకులు గాదిపాకుల గోపి, హేమంత్ అనే కిట్టు, మధు, చెంచయ్య, వాసునాయుడు, హిమత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల ఆవరణలో చెట్లు నాటిన ప్రిన్సిపల్

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు శ్రీకాళహస్తిలోని విద్యాప్రకాశానంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి సారధ్యంలో అధ్యాపకులు సిబ్బంది చెట్లను నాటారు. నూతనంగా ఏర్పడ్డ కళాశాల ఆవరణను పచ్చదనంతో నింపాలని స్వచ్ఛమైన గాలితో ఆహ్లాదంగా తీర్చి దిద్దుటకు ఇదో అవకాశం అని సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆయనతో పాటు ఎన్‌సిసి ఆఫీసర్ హరికృష్ణ, అధ్యాపక బృందం దుర్గారావు, విజయసారధి, గిరి ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## వేదాంతపురంలో రక్తదాన శిబిరం



**తిరుపతిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త:** వేదాంతపురం గ్రామ సర్పంచ్ చెఱుకుల జనార్ధన్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జనార్ధన్‌యాదవ్ అభి మానులు, గ్రామ ప్రజలు స్వచ్ఛంధంగా రక్తదానం చేసారు. అనంతరం సచివాలయం వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యధర్శి మునీశ్వరి, కుమార్, ప్రసాద్, ముని, తుల్లా, రాజుపాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యులు కావాలి



**తిరుపతి విద్య, జూన్ 5 ప్రభాతవార్త** భావితరాల భవిష్యత్తు కోసం యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్, స్టూడెంట్స్ వెల్ఫేర్ కల్చరల్ విభాగం ఆధ్వర్యంలో ఎస్వీయూ జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన రిజిస్ట్రార్ భూపతినాయుడుతో కలసి పాల్గొన్నారు. వర్సిటీ ఆవరణలో ఆయన మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, ఉద్యోగులు ప్రతిన బూనాలని సూచించారు. అనంతరం పర్యావరణ సంరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దామోదరం, ఆచార్య లక్ష్మమ్మ, ఆచార్య ప్రయాగ, ఆచార్య జయచంద్ర, డాక్టర్ పత్తిపాటి వివేక్, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భారీ వాహనాలు లారీలు, టిప్పర్లు బంద్: సీఐ



**సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త:** సత్యవేడు పట్టణ పరిధిలోకి లారీలు, టిప్పర్ల ప్రవేశాన్ని జూన్ 6 నుంచి అనుమతించమని స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీనాయుడు పేర్కొన్నారు. పట్టణంలో జూన్ 11,12 తేదీల్లో జరగనున్న గంగజాతరను పురస్కరించుకుని గురువారం సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. గంగజాతర సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా సత్యవేడు మీదుగా తమిళనాడుకు వెళ్లే భారీ వాహనాలను ఇతర మార్గాల ద్వారా మళ్లిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి మార్గం నుంచి వచ్చే లారీలు, సరకు రవాణా వాహనాలను చెరివి, పాలగుంట క్రాస్ వద్ద మళ్లిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా తమిళనాడు నుంచి వచ్చే వాహనాలను దాసుకుప్పం ప్రాంతం వద్ద వెనక్కి తిప్పి పంపుతామన్నారు. దీంతో పాటు చెన్నై మార్గంలో మాధరపాకం క్రాస్ వద్ద వాహనాలను మళ్లిస్తామన్నారు. ఈ మూడు ప్రాంతాల్లోను పోలీసు బృందాలు ఏర్పాటు చేసి భారీ వాహనాలు సత్యవేడు వైపు రాకుండా డైవర్షన్ చేయనున్నట్టు ఆయన వివరించారు. అలాగే పట్టణంలో గంగజాతర ముగిసే వరకు శ్రీసిటీలో పని చేస్తున్న కార్మికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఆకతాయిల కదలికలపై పోలీసు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్టు సీఐ మురళీనాయుడు పేర్కొన్నారు. గంగజాతర సాంప్రదాయబద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీసు శాఖ తరపున అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామనిసీఐతెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 11వ తేదీ రాత్రి అమ్మవారి ఊరేగింపు సజావుగా సాగడానికి ఎస్ఐ రామస్వామి పర్యవేక్షణలో తగిన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నా మన్నారు.

## ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో జూన్ 12న అన్నదానం

**సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త:** పట్టణంలో జరగనున్న గంగజాతరను పురస్కరించుకుని జూన్ 12వ తేదీ ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం మండల అధ్యక్షుడు మురళి(చికెన్ చిన్న) పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ముదిరాజ్‌సేవా సంఘం ఆధ్వర్యంలో గంగజాతర సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే సత్యవేడులో జూన్ 11,12 తేదీల్లో వైభవంగా గంగజాతర జరుగుతుందన్నారు. ఈ క్రమంలో జూన్ 12న పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. ఇందుకు గాను ముదిరాజ్ కులస్తులు అందరూ వారి వారి శక్తి అనుసారం ఆర్థికంగా చేయూత అందించి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆర్థికంగా చేయూత అందించేవారు 8885138361 నెంబర్‌కి సంప్రదించాలని కోరారు.

## 24 నుంచి ఎంసీఏ పరీక్షలు

**తిరుపతి విద్య జూన్ 5 ప్రభాత వార్త**

ఎస్వీయూ పరిధిలో గతనెల 28వ తేదీ నుంచి ఈనెల 3వరకు జరగాల్సిన ఎంసీఏ నాల్గొవ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి రీ షెడ్యూల్ను ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ కే సురేంద్రబాబు విడుదల చేశారు. వాయిదా పడిన పరీక్షలను ఈనెల 24వ తేదీ నుంచి 30వ తేదీవరకు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలకు సమాచారం అందించామని, మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## ఆర్ఎర్ఎస్‌లో ఘనంగా ఖరీఫ్ విత్తన దినోత్సవము

**తిరుపతి విద్య జూన్ 5 ప్రభాత వార్త**




తిరుపతి ఎన్జీరంగా వర్సిటీ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం ఖరీఫ్ విత్తన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ వి సుమతి పాల్గొని నూతన విత్తనాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. అనంతరం క్రాప్ విభాగాధిపతి డాక్టర్ కే జాన్ నూతన వేరుశనగ, అపరాలు, నువ్వులు, చిరుధాన్యాలలో ఖరీఫ్ పంట కాలానికి అనువైన నూతన రకాల గుణగణాలు, విత్తన సుద్ధి, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. అనంతరం రైతులకు పలు రకాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీటక శస్త్ర విభాగాధిపతి డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ భారతి, డాక్టర్ అమరావతి, శ్రీవల్లిదేవి, మహేశ్వరరెడ్డి, తిరుపతి చిత్తూరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## మామిడి పంటకు టన్నుకు 12 వేలు నిర్ణయాన్ని అమలు చేయాలి

**పుత్తూరు రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:** మామిడి పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించడంలో వైఫల్యం చెందిందని, ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం టన్నుకు 12 వేలు చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. మామిడి రైతుల సమస్యలపై పుత్తూరు ప్రాంతంలో సీపీఎం, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం పర్యటించి మామిడి రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, ఫ్యాక్టరీ యజమానులతో, రైతులతో, రైతు సంఘాలతో చర్చించి టన్నుకు 12 వేలు చొప్పున చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినా ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. గుజ్జు ఫ్యాక్టరీ యజమానులుసిండికేట్‌గా మారి మామిడి రైతులతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎంజిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, పుత్తూరు కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాన్ని వినియోగిస్తే అధిక దిగుబడులు



**పుత్తూరు రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పుత్తూరు మండలంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం జరిగింది. వ్యవసాయ ఆధునీకరణ ద్వారా రైతు సాధికారత కోసం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తొరూరు, అమరంకండ్రిగ గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకుని పంట సాగులో స్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భూసార పరీక్ష ఫలితాలు అనుసరించి ఎరువులు వినియోగించుకోవాలన్నారు. అంతే తప్ప ఇష్టానుసారం భూమికి ఎరువులు వేస్తే పంట దిగుబడులకు నష్టం తప్పదన్నారు. డ్రోన్ వాడకం, వాటి ఉపయోగాలు గూర్చి తెలిపారు. ధరలపై జనుము, జీలగ విత్తనాలు అందుబాటులోఉన్నట్టుపేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి వేణుగోపాల్, పశు సంవర్ధకశాఖ అధికారి దివాకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు మురళి, శిరీష, లావణ్య, సెల్వం, తరుణ్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ సర్పంచ్ వసంతమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన

**వడమాలపేట, జూన్ 5 ప్రభాతవార్త:** తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. వడమాలపేట మండలంలోని కాయంపేట, చింతకాలవ, పత్తి పుత్తూరు గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, రైతులతోచర్చా కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు పీఎం కిసాన్, పీఎంఎఫ్‌బీవై భూసార పరీక్ష పత్ర పథకం, కిసాన్‌క్రెడిట్ కార్డు పథకం మొదలైన పథకాలు, రాబోయే ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల్లో నూతన రకాలు, చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, వ్యవసాయ డ్రోన్‌లు, జీవన ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పాడి పశువుల పోషణ, సమగ్ర వ్యవసాయ విధానం, వ్యవసాయ శాఖ నుంచి అందిస్తున్న వివిధ సేవలు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో మొబైల్ యాప్‌ల ప్రాముఖ్యత, వినియోగం మొదలైన అంశాలపై అవగాహన కల్పించి, రైతులకు జనుము విత్తనం పంపిణీ చేశారు. జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, రాస్ కేవీకే విస్తరణ శాస్త్రవేత్త రామ్ కుమార్, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్త భరత్‌కుమార్, జిల్లా శిక్షణకేంద్ర శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, పత్తి పుత్తూరు గ్రామ సర్పంచ్ తులసి, ఉమాపతి రావు, రమేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది మోహన్, శ్రీవాణి, అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వందశాతం సరకులు పంపిణీ చేయాలి - తహసీల్దార్

**వడమాలపేట, జూన్ 5 ప్రభాతవార్త:** నిత్యావసర సరకులు వంద శాతం లబ్ధిదారులకు అందేలా డీలర్లు కృషి చేయాలని వడమాలపేట తహసీల్దార్ జరీనా తెలిపారు. గురువారం వడమాలపేట రెవెన్యూ కార్యాలయంలో డీలర్లతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 86 శాతం మందికి సరకులు పంపిణీ చేసి జిల్లాలో 4వ స్థానంలో ఉన్నామని తెలిపారు. సరకులు తీసుకుని వారిని గుర్తించి అవసరం అయితే వారికి ఫోన్ చేసి త్వరగా తీసుకునేలా చూడాలన్నారు. ప్రతి కార్డు దారుడు సరకులు తీసుకునేలా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు.

# వైసీపీకి దమ్ము, ధైర్యం ఉందా... అభివృద్ధి చేసింది మేమే

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



కోట, జూన్ 5 ప్రభాతవార్త : గతంలో గూడూరు నియోజకవర్గంలో నాటి ఎమ్మెల్యే ఏమైనా అభివృద్ధి చేశారా చెప్పండి అంటూ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రశ్నించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గతంలో 2014 నుంచి 2019 వరకు తాను చేసిన అభివృద్ధి పనులే ఏ గ్రామానికి వెళ్లినా కనిపిస్తున్నాయని చెప్పారు. గతంలో కోటలో ఇండోర్ స్టేడియం మంజూరు చేస్తే, 2019 నుంచి 2024 వరకు ఆ పనులకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్నారు. ఇటీవల జలీల్ అహ్మద్ తనను కలిసి ఇండోర్ స్టేడియం పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడంతో శాప్ డైరెక్టర్‌తో మాట్లాడి రూ.2కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట రేంజ్ ఆఫీసర్ రవీంద్రనాయక్, కొత్తపట్నం సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివా సులు, తహశీల్దార్ కె.జయ జయరావు, సిఐ హుస్సేన్‌బాషా, ఎస్ఐ పవన్‌కుమార్, మండల టిడిపి కన్వీనర్ ఎం.సర్వోత్త మరెడ్డి, ప్రధాన కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, తీగల సురేష్‌బాబు, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, సర్పంచ్ వెంకటరమణమ్మ, చిట్టమూరు మండల కన్వీనర్ కిషోర్‌నాయుడు, వాకాడు మండల కన్వీనర్ మధురెడ్డి, మొబిన్‌బాషా, చెంగలరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.

# గూడూరు డివిజన్

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి : ఎంపీపీ



వెంకటగిరి, జూన్ 5 ప్రభాతవార్త : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ తంబిరెడ్డి తనుజరెడ్డి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నగరంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, టిడిపి నేత శివారెడ్డి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే



గూడూరు, జూన్ 5 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి, హరితాంధ్రప్రదేశ్‌కు తోడ్పడాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలియజేశారు. పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో అశోక్ నగర్ ప్రాంతంలో ఉన్న పార్కులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో హరితాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు,గుండాల భారతి, రమేశ్, దారిని రాంప్రసాద్ యాదవ్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లను పెంచాలి

- టిడిపి అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు



బాలాయపల్లి, జూన్ 5 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాలాయపల్లిలోని చెత్త నుండి సంపద కేంద్రం ఆవరణలో ఎంపీడీఓ కే శ్రీనివాసులు, ఏపీఓ జ్యోతి, సర్పంచ్ దట్టం అంజలి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, ఏపీఎం పోలమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మోహన్ రాజులు విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడాలని తెలిపారు. మానవుని మొనుగడ కోసం చెట్లు ఎంతగానో అవసరం అని చెప్పారు. వెంగబాంబాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కరుణ కుమారి, అధ్యాపకులు మునేంద్ర, మల్లేశ్వరి, మహిళా పోలీస్ సామ్రాజ్య లక్ష్మి, ధన్య, పంచాయతీ కార్యదర్శి దయాకర్, విద్యార్థులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే శ్రీనివాసులు, ఏపీఓ జ్యోతి, సర్పంచ్ దట్టం అంజలి, ఏపీఎం పోలమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మోహన్ రాజులు వెలుగు సిబ్బంది సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మండల లీగల్ సర్వీసెస్



గూడూరు, జూన్ 5 ప్రభాతవార్త : గూడూరు రెండవ పట్టణంలో ఏర్పాటైయున్న కోర్టు ప్రాంగణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ గూడూరు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, 7వ అడిషనల్ డిస్టిక్ జడ్జి కె.వెంకట నాగపవన్, సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బివి.సులోచన రాణి చేతుల మీదుగా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ జనరల్ సెక్రెటరీ ఎంవి. కృష్ణయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏ.కోటేశ్వరరావు, పానల్ లాయర్ అరవ పార్వతయ్య, మహబూబ్ బాషా,అబ్దుల్ కలాం ట్రస్ట్ అధ్యక్షులు తాజుద్దీన్, లోక్ అదాలత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



గూడూరు, జూన్ 5 ప్రభాతవార్త : గూడూరులోని త్యాగరాజావీధిలోని శ్రీకళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి దాతలుగా రోహిణమ్మ ఐదువేల రూపాయిలు, పలసరుకులు అందజేశారు. ఇంకా ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ, శశిరేఖా, ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

## ఆత్మ గౌరవ భరోసా సభను విజయవంతం చేయాలి

గూడూరు, జూన్ 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న బీసీ ఆత్మ గౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్, గూడూరు నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు తల్లం ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద గూడూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తల్లం ప్రసాద్ ఆధ్వర్యంలో బిసి ఆత్మగౌరవ భరోసా గోడపత్రికలను విడుదల చేశారు. సభను ఈనెల 22వ తేదీన తిరుపతిలోని ఇందిరా మైదానంలో నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం గూడూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ముమ్మడి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడిగా జగన్నాథం తదితరులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాసిన భాస్కర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్, తిరుపతి పట్టణ అధ్యక్షులు జగదీష్, ఉదయగిరి మోహన్ గౌడ్, తిరకాల పురుషోత్తం గౌడ్, భరత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు జనసేన కార్యకర్తల వ్యక్తిగత తగాదాలు

గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త : జనసేన పార్టీకి సంబంధించి ఇద్దరు జనసేన కార్యకర్తల వ్యక్తిగత తగాదాలు కారణంగా ఆ వివాదాన్ని జనసేన పార్టీకి ఆపాదించి జనసేన పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చేలా చేయడం చాలా బాధాకరమైన విషయమని జనసేన నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ గూడూరులో నాలుగవ తారీకు రాత్రి జరిగిన ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు కూడా జనసేన పార్టీకి నిజమైన జనసైనికులు. గతంలో వారిద్దరి వ్యక్తిగత విషయాలలో వివాదం కారణంగా మరల నాలుగో తారీఖున వారిద్దరు మధ్య గొడవ జరిగింది. దీనిని జనసేన పార్టీకి ఆపాదిస్తూ జనసేన పార్టీ కార్యకర్తలు గొడవ చేశారని చెడ్డ పేరు వచ్చేలా కొంతమంది నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వేములపాటి అజయ్ కుమార్ ప్రోత్సాహంతోనే ఇది జరిగిందని చెప్పడం చాలా దారుణమైన విషయంగా పరిగణిస్తున్నామన్నారు. వేములపాటి అజయ్ కుమార్ ఒక క్రమశిక్షణ కలిగినటువంటి జనసేన నాయకులు. నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ 34వేల సభ్యత్వాలు చేయగలిగింది అంటే అజయ్ కుమార్ కృషి ఎంతో ఉంది అలాగే ఆయన ఏపీ రాష్ట్ర చైర్మన్‌గా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులుగా పనిచేస్తూ జిల్లాలో కొత్త వ్యక్తులను జనసేన పార్టీ బలోపేతానికి ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళుతున్నారన్నారు.దీని వెనుక కొంతమంది జిల్లాలోని నాయకుల ప్రోత్సాహంతోనే పోలీసు కేసులు పెట్టుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మేము రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ సంఘం ఒక కమిటీ వేసి విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



ఓజిలి, జూన్ 5 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుదాం అని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నేత మల్లికార్జున్‌రెడ్డి, పిలుపు నిచ్చారు. గురువారం ఓజిలి మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనం ప్రాంగణంలో ఎంపీడీవో విజయలక్ష్మ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలోభాగంగా మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ఏపీవో, ఉపాధి హామీ సిబ్బంది,అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలిచిన ఆరిమేనుపాడు గ్రామం



ఓజిలి, జూన్ 5 ప్రభాతవార్త : మండలం ఆరిమేను పాడు గ్రామంలో శ్రీ ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి 10వ వార్షికోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అమ్మవారి ఊరేగింపు సమయంలో 11 కేవి విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమాదానికి గురైన పనబాక గౌరి, పనబాక నాగూరు, పనబాక బోసు, ఎత్తుగుంట రఘు, సుబ్రహ్మణ్యంలకు ఆరిమేను పాడు గ్రామ ప్రజలు అండగా నిలిచారు. కుల మతాలకతీతంగా యువత అందరూ కలిసి, మానవతా దృక్పథంతో ఆ కుటుంబాలకు, నగదు రూపంలో సేకరించి, అలాగే స్ఫూర్తి సేవా సంస్థ ద్వారా పదిహేనువేలు తీసుకుని దాదాపు నాలుగున్నర లక్షల రూపాయలు గ్రామస్తులు సమకూర్చి విద్యుత్ ప్రమాదానికి గురైన బాధితులకు ఆరిమేను పాడు గ్రామస్తులు తరపున గురువారం వారికి అందజేశారు. వారికి అండగా గ్రామం ఉంటుందని భరోసా కల్పించారు. మాకు అండగా నిలిచి ఆపదలో దేవుళ్ళుగా నిలిచిన మా గ్రామ ప్రజలకు, పెద్దలకు, యువతకు రుణపడి ఉంటామని బాధితులు పేర్కొన్నారు.

## సూళ్లూరుపేటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య పర్యవేక్షణలో మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైల్వేఫీడర్స్ రోడ్డులో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం ఒక్క చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, పచ్చవ మాధవనాయుడు, చిట్టేటి పెరుమాళ్లు, దంతాల రవి, సిహెచ్ రమణయ్య, పామూరు మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమనెల్లూరు పాఠశాలలో ఆఫీసు గది దగ్ధం

కోట, జూన్ 5 ప్రభాతవార్త : మండలం ఉత్తమనెల్లూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న ఆఫీసు గది దగ్ధమైనట్లు ఉపాధ్యాయులు ఎంఇఒ మస్తానయ్యకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేసవి సెలవుల్లో పాఠశాలకు ఉపాధ్యాయులు తాళం వేసి వెళ్లారు. అయితే పాఠశాలలో సంసిద్ధత కార్యక్రమానికి ఉపాధ్యాయులు వెళ్లారు. ఆఫీసు గది అగ్ని ప్రమాదానికి గురై ఉంది. కార్యాలయంలోని ఐఎస్‌పి ప్యానల్‌తో పాటు ఇతర పరికరాలు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి.

## ఇంటర్ విద్యార్థికి అభినందనలు

కోట, జూన్ 5 ప్రభాతవార్త : కోట ప్రభుత్వ జూనియర్ కాలెజి (జిల్లా పరిషత్ హైస్కూలు)లో గత సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థి యనమల శివాని 984 మార్కులు సాధించింది. ఆ మేరకు గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ విద్యార్థిని శివానిని శాలువాతో సన్మానించారు. ఈ విద్యార్థిని ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.

## అక్కరపాకలో శ్రీవేమాలమ్మ ఊరేగింపు



దొరవారి సత్రం,జూన్ 5ప్రభాతవార్త: దొరవారి సత్రం మండల పరిధి లోని అక్కరపాక గ్రామంలో గురువారం శ్రీ మొలక వేమాలమ్మ పరమేశ్వరి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉదయం నుండి గణపతి పూజ వాస్తు పూజా అఖండ దీపస్థాపన సర్వతో బద్ర మండల నవగ్రహ దిక్కల్పక వాస్తు క్షేత్ర పాలక మండప పూజలు జలాదివాసం అగ్ని ప్రతిష్ఠ పూజలను ఘనంగా ఏర్పాటు చేశారు.పండిత బ్రహ్మణలతో ఉదయం నుండి దేవాలయం చుట్టూ ప్రత్యేక పూజలను చేశారు.ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవారి పూజలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి ప్రసాదాలను భక్తులకు అందజేశారు అదే విధంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కోలాటం, రామాంజనేయ యుద్ధం ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి.

## ఎమ్మెల్యేచే వనసంరక్షణ చెక్కులు పంపిణీ



చిట్టమూరు, జూన్ 5 ప్రభాతవార్త : శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టమూరు మండలానికి చెందిన వన సంరక్షణ సమితి సంఘ అధ్యక్షులకు చెక్కులు పంపిణీ చేశారు. స్వర్గీయ ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయా గ్రామాల్లోని అటవీ భూముల్లో గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తూ వన సంరక్షణ సమితి ఏర్పాటు చేశారు. చిట్టమూరు మండలంలోని యాకసిరి, మొలకలపూడి, ఎల్లసిరి, చిల్లమూరు తదితర గ్రామాలలో వన సంరక్షణ సమితి సంఘాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లోని సంఘ సభ్యులు నిర్దేశించిన భూములలో జామాయిల్ కదా మొక్కలను పెంచి వచ్చే ఫలితాన్ని పంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో అటవీశాఖ అధికారులే వన సమరక్షణ సమితిలోని చెట్లను నరికి సొమ్ము చేసుకోవడంతో అప్పట్లో అటవీ శాఖ అధికారులకు సంఘ సభ్యులకు మధ్య పెద్ద దుమారం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం భాగంగా. చిట్టమూరు మండలంలోని ఎల్లసిరి గ్రామానికి చెందిన స్థానిక బీసీ సంఘం నాయకులు కాపులురు చెంచు రామాచారి ఆధ్వర్యంలో నాలుగు లక్షల అరవేల రూపాయల చెక్కును సంఘ అధ్యక్షులు ధనమ్మకు పాశం సునీల్ కుమార్ అందించారు.

## భూసారం పెంచేందుకు శ్రద్ధ చూపాలి



బాలాయపల్లి, జూన్ 5 ప్రభాతవార్త : రైతులు పొలాల్లో భూసారం పంచేందుకు పచ్చిరొట్ట విత్తనాలు చల్లి పెంచి వాటిని కలిగి ఉండాలని పేరివరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ నాగార్జునరెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, వెంకటగిరి శాస్త్రవేత్తలు మండలంలోని పూట్లపల్లె గ్రామంలో రైతుల కొరకు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రైతులు తొలకర్లు పడే ముందు 30రకాల విత్తనాలను ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండి) కింద పొలం చల్లుకుని 45 రోజుల తర్వాత కలియదున్నుకుంటే భూమిలో సేంద్రీయ కార్బన్ పెరగటంతో పాటు, భూసారం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త, రాజీవన, వ్యవసాయ అధికారి శిరీష, విఏఏ సలీం, గ్రామ సర్పంచ్ సుధాకర్ బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## అధునాతన పద్ధతులు పాటించాలి



వెంకటగిరి, జూన్ 5 ప్రభాతవార్త : వ్యవసాయ రంగంలో రైతులు అధునాతన పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వెంకటగిరి, బాలాయపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ పంటలకు సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, నేల పరీక్ష విధానాలు, పంట వైవిధీకరణ యంత్ర ఆధారిత వ్యవసాయంల వినియోగం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే, శాస్త్ర వేత్తలు విజయ శ్రీ, రాజీవ, వారి పరిశోధన శాస్త్రవేత్తలు మంగళ దీప్, బండప్ప, సిడిపిఓ శంషాద్ బేగం పాల్గొన్నారు. రైతులు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

## నా భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి:మావిళ్ళయ్య



తిరుపతి హెల్త్, జూన్ 5ప్రభాతవార్త: తనకు అనువంశికముగా వచ్చిన భూమిని కొందరు నకిలీ డాక్యుమెంట్లను తయారు చేసిన కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మావిళ్లయ్య అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కెవిబిపురం మండలం, రాయిపేడు గ్రామ లెక్క దాఖలా సర్వే నెంబరు 164/15లో 48 సెంట్లు భూమి వుందన్నారు. దీనిని కొంతమంది ఎమ్మెల్యే అనుచరులు నోషనల్, డికెటి ఖాతాలకు సంబంధించిన భూముల వివరాలను సేకరించి ఆ భూముల రికార్డులను తారుమారు చేస్తూ, తప్పుడు పత్రాలు తయారు చేసిన ప్రజలను తీవ్ర ఇబ్బందుకలు గురిచేస్తున్నారని అన్నారు. ఈ అక్రమాలకు అధికారులు వత్తాసు పలుకుతూ, పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలో ఓ తహశీల్దార్ ఇచ్చిన వ్రాతమూలక విరణలో తన భూమికి సంబంధించి కోర్టు వివాదాల్లో ఉందని, కోర్టు ఉత్తర్వుల మేరకు తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపియున్నారని వివరించారు. దీంతో 1బి అడంగల్‌నో హోల్డర్‌లో అధికారులు ఉంచారని, ఇప్పుడు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న వారిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఘనంగా వన సంరక్షణ మహోత్సవాలు



సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త: భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ అవసరమని సత్యవేడు జ్యూడిషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకట నాగరాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్, మండల పరిషత్ విస్తరణాధికారి తరుణాకర్‌రెడ్డి, పీఆర్ ఏఈ ఇబ్రహీం ఖాన్, హౌసింగ్ ఏఈ భానుప్రకాష్, ఎంఈవో రవి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త : యోగాతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ కడ కార్యాలయం నుంచి పాతపేట చెరువు కట్ట దాకా కొనసాగింది. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ ఈఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైజాగ్‌లో ఈనెల 21న రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున చేపడుతోందన్నారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్ తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, యోగా గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమెరికా బృందం సందర్శన



శాంతిపురం, జూన్ 5 ప్రభాతవార్త : స్థానిక శ్రీ పరమహంస యోగానంద విద్యాలయలో గురువారం అమెరికాకు చెందిన లెహిఘ్ విశ్వవిద్యాలయంకు చెందిన బృందం సందర్శించింది. ప్రొఫెసర్ ఎరిక్ ఒబెసేకరే, థియోడర్ స్ప్రియర్, ఎమ్మానజారియాన్, లిలియా గనా, నాడ్జిలీ జిమెనెజ్ బీల్మా, స్విన్‌బర్న్ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జాసన్ సార్జెంట్, ఎన్‌వీఎన్ఆర్ చందు బరోల్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న అటల్ ల్యాబ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి నటేష్, ఛాయాదేవి, ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, ల్యాబ్ ఇన్‌చార్జ్ అక్షిత పాల్గొన్నారు.

## 40 స్థానిక మొక్కజాతులు నాటుతాం

-వనమహోత్సవంలో టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:పర్యావరణ పరిరనక్షణలో భాగంగా తిరుమలలో మరింత పచ్చదనం పెంపొందించేందుకు 40 రకాల స్థానిక మొక్క జాతులు నాటుతున్నామని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కొండపై అదనంగా 80శాతం పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరింతగా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. గురువారం ఉదయం తిరుమలలోని ఆక్టోపస్ భవనం వద్ద ఆయన మొక్కలు నాటారు. స్వయంగా నీళ్ళు పోశారు.

## రామాపురం రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్



శ్రీకాళహస్తిరూరల్,జూన్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం రామాపురం గ్రామానికి సమీపంలోని రామాపురం రిజర్వాయర్‌ను గురువారం కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ పరిశీలించారు.ఇక్కడ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఉన్నారు.దాని ద్వారా 3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. నగర వనం ఏర్పాటుకు సంబంధించి పరిశీలించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ సమీపంలోని రామాపురం ప్రాజెక్టు స్మార్ట్ సిటి నిధులతో సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి ఫ్లోటింగ్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు.ఈ ప్రాజెక్టు పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆయనతో పాటు ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డిఅటవీ అధికారి సెల్వం,జిల్లా అటవీ అధికారి వివేక్ ఉన్నారు. కాగా రిజర్వాయర్‌లో నీటి మట్టంను పరిశీలించారు.ఈ ప్రాజెక్టు నుంచి తిరుపతి పట్టణానికి నీటిని సరఫరా చేస్తున్నారు.అలాగే నీటి మట్టంను అధికారులనుఅడిగి తెలుసుకున్నారు.

## శివయ్యసేవలో హరిజవహార్ పూజలు

శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాల యంలో గురువారం రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి కుటుంబ సభ్యులతో శివయ్య దర్శనానికి వచ్చారు. సీనియర్ ఐఏయస్ డాక్టర్ హరిజవహర్‌లాల్ రాగా ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి వేదపండితులు స్వాగతం పలికారు. వారితో పాటు డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి, ఎఇఓ సతీష్‌మాలిక్‌లు పర్యవేక్షించారు.

## రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాలి : ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్




పుత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. గురువారం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలో రోడ్డుకు కిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కొంత మంది తిరుమల కొండలను బోడి కొండలని విమర్శించారని, తన తండ్రి దివంగత గాలి ముద్దుకృష్ణమనాయుడు అటవీ శాఖ మంత్రిగా వున్నపుడు తిరుమల కొండలపై పచ్చదనం కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే హెలీకాప్టర్‌పై నుంచి విత్తనాలు చల్లడం ద్వారా తిరుమలతో పాటు శేషాచలం అడవుల్లో ఎర్రచందనం వృక్ష సంపదను అభివృద్ధి చేశారని తెలిపారు. అమరావతిలో కూడా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలికార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, మునిసిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, పట్టణపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.ఎస్.గణేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం కాదు...పర్యవేక్షణ వుండాలి : గంజి



పుత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త :వ్యక్తులు గాని, సంస్థలు గాని మొక్కలు నాటడంతో పని అయిపోయిందని అనుకోకూడదని, అవి పెరిగి చెట్లు అయ్యే వరకూ వాటిని సంరక్షించాలని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య సూచించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రూరల్ మండలంలోని తడుకు పంచాయతీ గోపాల కృష్ణాపురం గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హరితాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల ఆవరణలో లేదా వెనుక గాని ఖాళీ స్థలాల్లో చెట్లను పెంచాలన్నారు. నేరేడు, ఉసిరి, జామ, సీతాఫలం చెట్లను పెంచడం వల్ల అటు పర్యావరణ పరిరక్షణ, ఇటు ఫలసాయం రెండు రకాలుగా ప్రయోజనకరంగా వుంటుందని తెలిపారు. భూతాపాన్ని తగ్గించడానికి చెట్లను పెంచడం తప్పని సరని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.బాలాజీ, వెంకటేష్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, నాయకులు అమర్‌నాథ్, మోహన్‌రాజు, కరుణయాదవ్, మహేష్,సుబ్బు, ఎంపిడిఒ, ఎపిఒ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు కృషి చేద్దాం : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 5 ప్రభాతవార్త : ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు బజారులో ప్రజలకు గుడ్డ బ్యాగులను కమిషనర్ పంపిణీ చేసి, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వారందరూ గుడ్డ, జూట్ బ్యాగులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.